# అభాగ్యులు

ఆరుమిల్లి విశ్వనాథరావు

●

(గతసంచిక తరువాయి)

అసలు కథనువిడచి యింతదూరం వచ్చినందుకు క్షమించండి. నాహృదయంలోని భాధఅలా అనిపిస్తోంది.

ఇలా అని ఆయన లోనికివెళ్ళిపోతూంటే శారద దీనంగా ఒక్కసారి తొందరగా—

'ఒక్కసారి రాండీ!'

ఆయన ఆగి—

'ఒక్కసారి... దేనికీ... సారి? డబ్బు తెచ్చావా?' అని ఆయన కోపంగా అడగటంతో ఒక్కసారి తెల్లబోయింది. అంతవరకూ కనుకొలకుల్లో నిల్చిపోయిన కన్నీటిబొట్టు ఒక్కసారిగా భూమ్మీదపడ్డాయ్. డబ్బు...డబ్బు...డబ్బేవుంటే తను రెండు దినాల్నుంచి పస్తుంటుందా?

'చాల ప్రమాదస్థితిలో...వున్నదండీ...వొక్కసారివచ్చిచూడండీ...తర్వాత యిచ్చుకుంటామండీ...నమ్మండీ...యిచ్చుకోలేకపోతే... నే మీయింట్లో దాసీపనిచేసి తీర్చుకుంటాను...మాఅమ్మను బ్రతికించండీ...దయ చూపండీ...నాకు దేవుడు...మిమ్మల్నే చూపించాడు...'

యిక ఆపైన ఆ నిర్భాగ్యురాలికి పెదిమలు తడబడినై. మాటలురాలేదు. యేం మాట్లాడవలెనో తోచలేదు.అభావలో ఆమెకు మాటలే కరువైనాయి.

కనీసం ఆ ముగ్ధబాలిక దీనత్వానికి, ప్రతి హృదయాన్నీ ద్రవింపచేసే ఆమె అప్పటి పరిస్థితికి, తడబడే ఆమాటలకి...ఆహృదయం కరగాలి. కానీ అది యే యినుంతోనో తయారుకాబడ్డది. యీషన్ మాత్రం కరుగలేదు. జాలి అనేది చనిపొయ్యింది... దయనేది యేమంటలోనో మాడిపోయింది. ముందే రాశాను కదూ? యవన్నీ కఠినశిలాహృదయాలు. విసుగుదలతో ఆయన యిచ్చినజవాబు—

'అరువు కోరటానికిదేం చిల్లరిదుకాణం కాదు. పో! పో! గవర్నమెంటు హాస్పిటలుకు పో...'

తలుపులు మూసుకుపోయాయి...ఆబాలిక కనులుకూడ మూతలుపడినై. యింతటి గొప్పసలహాను తను యివ్వాల్నా? ఆ నిరాకరణతో ఆ చిన్నిహృదయం నిస్పృహతో చీటలువాలింది. వెలుగుపోయి అంతటా అంధకారం ఆవరించినట్టు, భూమి తలక్రిందులౌతున్నట్టు,ఆకళ్ళకు అవుపిస్తోంది. నిరాశతో నిట్టూర్చుతూ తడబడే అడుగులతో గుమ్మం దిగపొయ్యేసరికి, డాక్టరుగారిప్రేమను సంపాయించిన బొచ్చుకుక్క యెక్కణ్ణించో 'భొయ్‌భొయ్' మంటూ వచ్చి మీదపడేసరికి ఆప్రాణాలు నిలువునా యెగిరిపోయాయ్. ఆ గచ్చుమెట్లుమీద తూలిపడిపోయింది. అసలే మాసిచినిగిపోతున్న ఆవలె పాటును తన పండ్లతోపట్టి లాగి మరింత లాగేసింది. చింపేసింది. యింతలో ఆడాక్టరుగారి పనిమనిషి (మంచి బలేపని చేసిందని కాబోలు) యికిలించుకుంటూవచ్చి ఆ కుక్కని మెచ్చుకుంటో రెండుచేతుల్తోనూ ఆకుక్కని లేవదీసి భుజాలమీద యెక్కించుకున్నాడు. 'పిల్లికి చెలగాటం ఎలక్కి ప్రాణసంకటం' అన్నట్టు యేడ్చేవారిని చూసి నవ్వటం యీలోకానికి పాడునైజం. వినోదమూను,

చేతినున్నగాజులు బ్రద్దలై చేతినిగ్రుచ్చుకుని రక్తంకారుతూంటే, ఆరక్తాన్ని తుడుచుకుని, కళ్లమ్మట యేకధారగా కారుతున్ననీళ్లనుతుడుచుకుంటూ, తన దీనస్థితిని నిందించుకుంటూ నెమ్మదిగాలేచి, రోడ్డెక్కి నడచిపోతోంది. చేసేదేంలేక యింటికే— అమ్మ యెలావుందో అనే ఆతృతలో. చినుకులు ప్రారంభమయ్యాయ్. వడివడిగా నడబోయికళ్లు తిరిగి ఆ రోడ్డుపయిన పళ్ళా పడిపోయింది. మోకాళ్ళు

కొట్టుకపోయాయ్...రక్తం స్రవిస్తున్నై. లేచింది. వంట్లో నీరసం. కాళ్ళల్లో నీరసం. వర్షం యెక్కువై పోయింది. దాంతో రియ్యునివీచేగాలి. త్రోవలో వున్న మర్రివృక్షం క్రింద నిల్చుంది. చలిచేత శరీర మంతా వణుకుతోంది. యెంతవర్షాన్ని ఆపగలదా చెట్టుమాత్రం? బట్లన్నీ తడిసిపోయాయ్. తలంతా తడిసి ముద్దయి నీరుకారుతోంది. ఎక్కడ తన పెళ్ళాంతో కులుకుతూ వినోదిస్తున్నాడో, ఆ పాడు దైవం? తనవంటి నిరపరాధులకే యీబాధలు, యీ కష్టాలు, యీ అగచాట్లు. ఆ పెద్దగాలికి చెట్టుకొమ్మ వొహటి పెళపెళలాడుతూ భయంకరంగా విరిగింది. యింకొంచెమయితే తనమీద పడునేమో? నిజంగా పడితే యీ భాదలన్నీ ఒక్కసారిపోను. ఆవర్షంలోనే అక్కడనించి కదిలింది. నెమ్మదిగా యిల్లుచేరింది.

ఆ చిన్నిఅరుగులు, ఆగోడలు, తడిసిపోయి కూలటానికి సిద్ధంగాఉన్నై. యింట్లో ప్రవేశించింది.

అమ్మ...అమ్మ పరున్నసులకమంచం...నీళ్లలో తేలుతున్నవి. అమ్మ యెక్కడా కదలటంలేదు. చూడటంలేదు. యీ స్వార్థహృదయాలకి తన ప్రాణాల్ని బలిచేసింది.

అమ్మప్రక్కలో కూర్చుని...అమ్మమొహంలో మొహంపెట్టి...'అమ్మా...అమ్మా...ఓ అమ్మా!' అరణ్యరోదనం.

వొక్కసారి బావురుమని యేడ్చేస్తో-'అమ్మా మాట్లాడవే...నాతోమాట్లాడవే అమ్మా!'

అమ్మశవాన్ని కౌవిలించుకుంది.

ఆ చిన్నిహృదయంయొక్క దుఃఖాన్ని యింక వ్రాయలేను...!


## మదనకామేశ్వర లేహ్యము




బలవర్ధకమయినది. మేహము నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని కలిగించుటలో అప్రతిహతమయినది.

2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 1-12-0

## రోజాపుష్ప లేహ్యము

మధురమయినది. మలబద్ధకమును ఖండించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి, మొదలగు వాటిని హరించి కొలవిరేచనమును చక్కగా కలిగించును.

15 తు॥ డబ్బీ రు. 0-14-0 వి. పి. చార్జి ప్రత్యేకము.

అన్ని ఔషధముల క్యాట్లాగు ఉచితం.

పి, సి. ఎ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం- పెరిదేపి, నెల్లూరుజిల్లా.

## చేతిపనుల వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళ తైలములు, ఘాణ సంచ, అత్తరు, పన్నీరు, పప్పరమెంట్లు, మందులు మొదలగునవి సులభముగాతయారుచేయుపరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టుఖర్చులు 5 అణాలు.

## కుట్టుపని స్వబోధిని

కోట్లు, ట్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టు క్రొత్తపద్ధతులు డ్రాయింగులలో గలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీగ్రంథముచూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీవారికిని ముఖ్యముగా చేతిలో వుండవలసిన పుస్తకము. ధర అ. 10.

మహారాజ పుస్తకశాల,

12, అరుణాచల మొదలివీధి, 18, బీటు, మద్రాసు.